# తీగెలు లేని టెలిఫోన్ ద్వారా ప్రేమ తీగెలల్లుకున్న సరికొత్త ప్రేమకథ!

(గత సంచిక తరువాయి)

నాతో ఆమె పరిచయం ఇతరుల దృష్టిలో కూడా పడింది.

ఒకసారి ఆమె, నేను కారిడార్‌లో మాట్లాడుకొంటూ వుండగా మా సీనియర్ స్టాఫ్ మెంబర్ వచ్చాడు మా వద్దకు.

"నీవు కూడా ప్రయత్నిస్తున్నావా" నాతో ఆమె వైపు చూస్తూ అన్నాడు. "ఈ చిన్నారి టైపిస్ట్ హృది చుట్టూ మంచులా గడ్డకట్టుకు పోయిన వ్యథను పోగొట్టడానికి మేము కూడా ప్రయత్నించాం. కాని మేమె వ్వరం సఫలం కాలేకపోయాం."




ఆ మాటలకు మే మిద్దరం నవ్వాం.

ఆ తరువాత నేను, అతను ఏకాంతంగా కలుసుకోవడం తటస్థించింది.

"మే మెవ్వరం ఆమెకు చేరువ కాలేక పోయాం. చనిపోయిన ఆ మె భర్తకు యింకా లాయల్టీ మెయిన్‌టైన్ చేస్తూ సన్యాసినిలా జీవిస్తూంది" అని అన్నాడు.

ఆమె భర్త పైలట్ అని, రెండు సంవత్సరాల క్రితం ప్లేన్ ఏక్సిడెంట్‌లో చనిపోయాడనికూడా అతనివల్లనే తెలిసింది.

*   *   *

ఒకరోజు సాయంకాలం పని ఉండడం వలన లేటుగా ఉండాల్సివచ్చింది ఆఫీసులో. ఆమెకూడా ఏదో టైప్ చేస్తూఉండి పోవాల్సివచ్చింది. ఆమె పొడవైన, సున్నితమైనవేళ్ళు టైప్‌రైటర్‌తోపియానో వాయిస్తున్నట్టుగా కదులుతున్నాయి. ఆ రోజు రాత్రి ఆమెకు ఫోన్ చేశాను.

"యు హేవ్ ఎ నాస్టీ టెంపర్. క్రిందటి సారి చెప్పకుండా మధ్యలో ఎందుకు ఫోన్ పెట్టేశావు? అనిల్ ఎంత మంచివాడను కున్నావు. ఈరోజు నన్ను ఇంటివద్ద డ్రాప్ చేశాడు."

"వాట్! డ్రాప్‌డ్‌యు?" అని ఆశ్చర్యాన్ని వెలిబుచ్చాను. నేను ఆశ్చర్యపోవడానికి కారణం లేకపోలేదు.

"ఈవాళ సాయంకాలం చాలా సేపటివరకు పనిచేయాల్సి వచ్చింది. అందుకని సాయంత్రం అతనే ఇంటివద్ద డ్రాప్ చేస్తానన్నాడు. హి ఈజ్ రియల్లీ గెలాంట్."

*   *   *

స్టుపిడ్‌గా ప్రవర్తిస్తోంది అనిపించింది. నిజమే. చాలసేపటివరకు పని చేసింది. అంత మాత్రాన ఆమెను తన ఇంటి వద్ద దిగబెట్టాలా? నాకో విషయం మటుకు తట్టింది. నేను ఆమెను అలా ఇంటి వద్ద దించాలనేది కోరికేమో. అది ఆమెకు ఏ మాత్రం అభ్యంతరం లేనట్లనిపిస్తుంది. లేకపోతే క్రిందటి సారి ఆమెకు ఫోన్ చేస్తున్నప్పుడు మధ్యంతరంగా ఫోన్ పెట్టేసినందుకు నామీద కోపంతో ఇలా అంటున్నదేమో. నన్ను మరింత అసూయాపరుణ్ని చేయడానికి. ఇదే నిజమైతే ఆమె టెలిఫోన్ ఎడ్మైరర్ అయిన నాకు కొంత ప్రత్యేకత విస్తున్న మాటేగా! ఈ విధమైన ఆలోచనలు నన్ను చుట్టుముట్టాయి. కాని మరోసారి ఆమె లేట్‌గా పనిచేయాల్సివస్తే నేనేమి చేయాలో నాకు విశదమయింది.

*   *   *

ఆ అవకాశం రానే వచ్చింది.

ఆమెతో ఆ వెడల్పాటి రోడ్డుమీద మెల్లగా నడుస్తున్నాను. మాట్లాడకుండా అలా నడచిపోవడం బావుండదని అడిగా-

"రోజూ సాయంకాలం ఏమి చేస్తుంటారు?"

"ఇంటివద్దనే కూర్చుంటాను."

"అలా వట్టినే కూర్చుంటారా?"

"వట్టినే యెందుకు కూర్చుంటాను? చదువుతుంటాను. లేకపోతే రేడియో వింటాను."

రాత్రి టెలిఫోన్ కాల్స్‌గురించి ఏమన్నా చెబుతుందా అన్న నా ఆశ అడియాశే అయింది. ఆ సంగతి ఆమె దాస్తోంది.

మధ్యలో ఆమె ఇల్లు వచ్చేసింది. ఆమె మూడవ అంతస్తువైపు చేయి చూపిస్తూ "ఆ కిటికీ కనిపిస్తున్నదే. అదే నారూమ్."

మేము ఆమె ఫ్లాట్‌కి ఎదురుగా నిలబడ్డాం.

"మీ ఎంట్రెన్స్ చాల చీకటిగా వుంది. పైకిపోయి మాట్లాడుదాం. మీరు ఇన్‌వైట్ చేస్తేనే అనుకోండి" అని అన్నాను.

"విత్ ప్లెజర్. కాని ఇప్పటికే ఆలస్యమయింది." ఆమె తన వాచీవంక చూసింది. ఆమెలో సహనం నశిస్తూందిఅనిపించింది.

"ఆలస్యమా? రోజూ ఇంత తొందరగా నిద్రపోతారా?"

"ఓ.... నో.... అంటూ నవ్వింది."

"నన్ను మీ ఇంట్లోకి ఆహ్వానించలేదు ఒక కప్పు కాఫీకి. అందుచేత దీనికి పనిష్‌మెంట్ ఏమిటో తెలుసా.... మిమ్మల్ని యింకా కొంతదూరం నడిపించడమే."

నిజానికి నన్ను తన ఇంటిలోకి ఆహ్వా

విస్తే నా డబుల్‌రోల్ గురించి చెప్పేద్దామనుకొన్నాను.

మేమిద్దరం కలసి వాళ్ళ బ్లాక్ చుట్టూ రెండుసార్లు ప్రదక్షిణం చేశాం కబుర్లు చెప్పుకుంటూ. మరల ఆమె ఇంటిముందుకు వచ్చినపుడు "వెల్, థాంక్యూ అనిల్. గుడ్‌నైట్" అని నవ్వి లోనికి వెళ్ళిపోయింది.

మెట్లమీద ఆమె హీల్స్ చప్పుడు క్లిక్ క్లిక్....మంటూ. అదే విధమైన చప్పుడు నాలోనూ ఏర్పడింది. ఎందుకు ఆమెకంత తొందర. ఎందుకు ఆమె అంత కలత చెందింది. ఎందుకు ఆమె వాచీవంక పదే పదే చూడడం. బహుశా టెలిఫోన్ కాల్‌కి సరియైన టైమ్‌కి ఉందామని కాబోలు. నేను ఫోన్ చేస్తానని ఆమె ఎదురు చూస్తూ ఉండొచ్చు.

* * *

కొన్నిరోజుల తరువాత.

మా ఎగ్జిక్యూటివ్ సెక్రటరీ నాన్ సెన్స్ మాట్లాడడం మొదలుపెట్టాడు మీటింగ్‌లో. మధ్యలో ఆటంకపరచి, పర్మిషన్ అడిగి, అతన్ని మాటలతో కీమా చేసేశాను. గుడ్లప్పగించి చూడ్డం తప్పించి నన్నేమి అనలేకపోయాడు.

అంతగా ప్రతిఘటించినందుకు తరువాత బాధపడ్డాను. ఆ పేపర్‌మీద అనేక సంవత్సరాలనుంచి ఆయన పని చేస్తున్నాడు. ఇంతవరకు ఎవరూ యిలా యెదురు మాట్లాడలేదు. మీటింగ్ అయిన తరువాత నేను చాలా అప్‌సెట్ అయ్యాను. మా విజయ్ యిచ్చిన సలహా గుర్తొచ్చింది. లైఫ్‌తో కాంప్రమైజ్ కాకపోతే జీవించడం కష్టం.

మొదటిసంగతి నాకు ఈ ఉద్యోగం వదలడం యిష్టంలేదు. రెండోది ఉషకూడా యిక్కడేవుంది. నేను మరల ఎగ్జిక్యూటివ్ సెక్రటరీ ఆఫీస్‌లోకి వెళ్ళాను. ఎందుకు అని చెప్పాల్సిన అవసరం రాదనుకొంటా.

* * *

ఆ రోజు రాత్రి ఉషకు ఫోన్ చేశాను. ఏం మాట్లాడాలో ముందే ఊహించుకొన్నాను.

"సునీల్, యునో .... యునో... అనిల్ నిజంగా దివ్యమైనవాడు. మా ఎగ్జిక్యూటివ్ సెక్రటరీని మీటింగ్‌లో దులిపేశాడని మా వాళ్ళంతా అంటున్నారు. నిజానికి ఇది నమ్మశక్యం కాకుండా వుంది. అతనిని ఎదురించినవారు ఎవరూలేరు ఇప్పటివరకు అలా అందరి ముందు."

"ఇటువంటి వాళ్ళ సంగతి నాకు బాగా



తెలుసు. మిగిలిన వాళ్ళలో గుర్తింపు కొరకు కొంతమంది ఇట్లా ఎదిరిస్తున్నట్లు, గర్జిస్తూన్నట్లూ మాట్లాడతారు. ఆ తరువాత మెల్లగా క్షమించమని అడిగేస్తారు ఎవరూ చూడకుండా. మీ అనిల్ కూడ అలాచేసి ఉండవచ్చు"

"నీవు చాల అసహ్యంగా మాట్లాడుతున్నావు? అతనంటే నీకు అసూయ ఎందుకు?"

"ఎందుకంటే నీవు అతనిని ఎక్కువ ఇష్టపడుతున్నావు. నేనేమో నిన్ను ప్రేమిస్తున్నాను కనుక."

"అయితే మనం ఒకరినొకరం ప్రేమిస్తే సరిపోతుంది." అంది.

"నిజానికి ఇది నీకు జోక్‌గా కనిపించవచ్చు. చిక్కేమిటంటే నీవు అతన్ని చూస్తావు, అతనితో మాట్లాడతావు. సినిమాకు వెళతావు అతనితో."

"అతనితో సినిమాకు వెళతానని నీకు ఎలా తెలుసు?"

"నా వూహ మాత్రమే."

ఆమె నవ్వింది. ఈ సలహా ఆమెకి చాల సంతోషం కలిగించి వుండవచ్చు.

"....కాని నాకు నీతో టెలిఫోన్ కమ్యూనికేషన్ మాత్రమే వుంది" అని అన్నాను.

"మనం దానికి ఒప్పుకొనే స్నేహం చేశాంకదా."

"నా గురించి అతనికి ఏమయినా చెప్పావా?"

"నేనంటే ఏమనుకొన్నావు? నేను ఈ విషయాన్నిగురించి యెవరికీచెప్పను. ఈ అనుబంధం నాకు ...."మాటలుకోసం తడుముకొంది. "పవిత్రమయిందిగా భావిస్తున్నాను"అని అంది.

* * *

ఆ మరునాడు మే మిద్దరం 'ఎయిర్ పోర్ట్ 75' సినిమాకు వెళ్ళాం. ఆ సినిమా చూసిన తరువాత ఉష మరీ అప్‌సెట్ అయింది. చాలసేపటి వరకు నాతో మాట్లాడలేదు. ఆమె హృదయపు బరువును భరించలేక నా ముందు వెళ్ళగ్రక్కింది.

వాళ్ళ కలయిక ఆకాశంలో జరిగింది. ఆమె సామాన్యమైన పాసెంజర్, అతను పైలట్. అతనితో కలిసి వుండడానికి ఆమె ఎయిర్ హోస్టెస్ అయింది. వాళ్ళిద్దరికి పెళ్ళయింది, ఆమె ప్రెగ్నెంట్ కూడా అయింది. ప్రతిసారిలాగే అతనికి వీడ్కోలివ్వడానికి ఎయిర్‌పోర్ట్‌కి వచ్చింది. "గుడ్‌బై" అని చెప్పి ప్లేన్‌వరకు సాగనంపింది.

అదే వాళ్ళ ఆఖరి కలయిక. వాళ్ళిద్దరి మధ్య ఎంతో దూరం.శాశ్వతమైనదూరం. లైఫ్‌కి, డెత్‌కి మధ్య ఉన్నంతదూరం. అంతులేని ఆకాశమంతదూరము, ఆ దూరాన్ని అధిగమించి అతను రాలేడు. ఆమె ఎదురుచూస్తూనే వుంది,నిరుపయోగమని తెలిసినా సరే.

ప్లేన్ టేక్ ఆఫ్ చేస్తున్నపుడు, మన ఆచారంలో చెప్పాలంటే ఆమె తనభర్తకు తర్పణం వదిలేసిందే అనుకోవాలి. విమానం గాలిలో లేచిన తర్వాత వర్షం కురవడం ప్రారంభించింది. ఇలా ప్లేన్ టేక్‌ఆఫ్ చేసిన తరువాత వర్షం కురవడం ఏరియేషన్ హిస్టరీలోనే మొదటిసారేమో.

రోడ్డుమీద నడుస్తున్న వాణ్ణల్లా ఆగవలసి వచ్చింది. ఆమె ఏదో వినడానికి ఆగింది. కొంతసేపటిలో విమాన శబ్దం వినిపించింది. ఆకాశంలో రంగురంగుల కాంతులు కనిపించాయి. ఆమెవిలపిస్తూ అంది, "దట్ ఈజ్ వేర్ హిజ్ గ్రేవ్ ఈజ్. విడోస్ గో టు సిమెటరీ. బట్....బట్ ఐ లుక్ ఎట్ ది స్కై."

తరువాత కొంతకాలం వరకు రాత్రులందు ఎయిర్ పోర్ట్‌కి వెళ్ళి ఆ ప్లేన్ వెళ్ళినవైపు చూస్తుండేదట. ఆ తరువాత ఆమెకు గర్భస్రావమయింది. అతని పిల్లవాణ్ణి కూడా పొందలేని దురదృష్టవంతురాల్ని అని వాపోయింది.

ఆమెను నా హృదయానికి హత్తుకొన్నాను. ఆమె కన్నీళ్ళు నా స్వెట్టర్‌లో ఇంకిపోయినవి

ఆమెను ఇంటి వద్ద విడిచిన తర్వాత వెంటనే ఆమెకు బయటనుంచి ఫోన్ చేశాను. ఆమె కంఠానికి ఓ విధమైన జీవమొచ్చింది. ఆమె సంతోషంగా వుందని గమనించాను.

* * *

మరునాడు ఆఫీసులో కలసినపుడన్నాను.

"నిన్న సాయంకాలం నిన్ను మీ ఇంటి వద్ద వదలి వెళ్ళిన తరువాత నీకు ఫోన్ చేశాను, నీ నంబర్ ఎంగేజ్ అయి వుంది. నాకు భలే ఆశ్చర్యమయింది. ఆ సమయంలో ఎవరితోమాట్లాడుతున్నావు?"

ఆమెలో రియాక్షన్స్ గమనిస్తున్నాను. ఒక్కసారిగా ఆమె ముఖంపాలిపోయింది. కొద్దిగా వణకడం ప్రారంభించింది. వెంటనే నా చేతిని తన చేతిలోకి తీసుకొని "మీకు తప్పకుండా రాంగ్ కనెక్షన్ అయుండాలి. బై దెన్ ఐ వజ్ ఆల్‌రెడీ ఇన్ డీప్ స్లీప్."

ఇంత స్ట్రెస్ చేసినా చెప్పకపోవడాన్ని బట్టి, ఆమె రాత్రి టెలిఫోన్ జీవితం గురించి నాతో ఇక చెప్పదనే అనుకోవాలి.

* * *

"రాత్రి మీరు నా కలలోకనిపించారు."

"చిత్రంగా ఉందే! నన్నింత వరకు నీవు చూడలేదు కదా. చూడనివాటి గురించి కల కనడం కష్టంకదా. అసలు ఎలా సాధ్యం?"

"మీరు రేడియో ట్యూన్ చేస్తున్నట్లు చూశాను."

"అయితే నేనెలా ఉంటాను?"

"టాల్, లాట్స్ ఆఫ్ ఫ్లఫీ హెయిర్, అండ్ విత్ లాంగ్ లెగ్స్."

ఆమె నిజమైన ఆకృతికి భిన్నంగా ఉండేటట్లు చెప్పాను.

"యు హావ్ గెస్స్‌డ్ రైట్. సో.... ఇక రోజూ రాత్రి నా గురించి కలగంటారన్నమాట."

"కాని నేనొక్కడినే కాదుగా మీగురించి కలగనేది."

"మళ్ళీ మీరు మొదటికే వస్తున్నారు."

"అదేమీకాదు. సోఫియాలారెన్స్, ఎలిజబెత్ టేలర్‌ల గురించి రోజూ ఓ వెయ్యిమంది కలగనేవారంట. మరి మీసర్క్యులేషన్ ఫిగర్ ఎంత?"

"ఐ ఎక్జిస్ట్ ఇన్ జస్ట్‌వన్ సింగిల్‌కాపీ, అండ్ ఓన్లీ ఇన్ యువర్ డ్రీమ్స్."

"మెనీ థాంక్స్."

"అంగీకరించాం. నీ చిలిపి మాటలు కొంత కట్టిపెట్టు. నాకో విషయం గురించి నీ సలహా కావాలి. మధ్యలో కోపగించుకోవద్దు. నేను చెప్పేది పూర్తి అయ్యేంత వరకు ఫోన్ పెట్టేయనని ప్రామిస్ చెయ్యి."

ఈ విధంగా ఆమె మాట్లాడవచ్చు అని నేను మూడు రోజుల క్రితమే వూహించాను. ఈ మూడు రోజులనుంచి ఆమె యెపుడు ఫోన్ చేస్తుందా అని యెదురు చూస్తూ వచ్చాను.

"మూడు రోజుల క్రితం అనిల్, తనని పెళ్ళిచేసుకొమ్మని అడిగాడు. నే నింత వరకు ఏమీ చెప్పలేదు. నీవు నా బెస్ట్ ఫ్రెండ్‌వి కనుక ఆ విషయమై నిన్ను సంప్రదిద్దామనుకొన్నాను."

ఆడవాళ్ళ సైకాలజీ ఎంత విచిత్రమయింది. వారు యెవరినైనా ప్రేమిస్తే పాత స్నేహితులు వెరీవెరీ బెస్ట్ అండ్ డియర్ ఫ్రెండ్‌గా కన్సిడర్ అవుతారు.

"డోన్ట్ మారీ ఎనీవన్ రూపా, ఆర్ ఎల్స్ యు మారీమీ. ఐ లవ్ యూ" అన్నాను. ఆమె ఫక్కున నవ్వింది నా మాటలకు.

"బి ఎ గుడ్ బోయ్. యు ఆర్ స్టిల్ ఎ యంగ్‌స్టర్ ఆఫ్టరాల్."

"నేను మంచి బాలుడనవని నీకెలా తెలుసు? నన్నుకూడా నీవుచూడలేదుగా."

"ఐ ఫీల్ ఇట్ ఇన్ ఎవ్విరిథింగ్. నీ వాయిస్, నీ మాటలు, నీ కారెక్టర్, నాపై నీకు గల ఏటిట్యూడ్‌ని బట్టి, నువ్వు అట్లా పిల్లాడిలానే ఉండాలి. పెద్దవాణ్ని అవుదామని తొందరపడొద్దు."

"నేను నీ అనిల్ కంటే పెద్దవాణ్ణి అయుండొచ్చేమో?"

"నో .... నో ....మై డియర్, ఈ విషయంలో మటుకు నీవు ఆడవాళ్ళ గ్రాస్పింగ్‌ని నమ్మవచ్చు." ఇదంతా ఓ ఫార్సులా ఉన్నా నాకు బాధనిపించింది.

"డోన్ట్ మారీ రూపా!' నీవు పెళ్ళి చేసుకొంటే నేనేమైపోవాలి. అతను నన్ను రాత్రుళ్ళు ఫోన్ చేయనివ్వడుగా."

"ఉయ్ విల్ థింక్ ఆఫ్ సమ్ థింగ్. అయినా టెలిఫోన్‌లో మాట్లాడడం పాపమేమీ కాదుగా."

అయ్యో! ఇది జరగని పని అని ఆమెకు ఎలా తెలియజేయాలి?

"అండర్‌స్టాండ్‌మీ. మీ మగాళ్ళంతా ఎంతో ఒంటరితనం ఫీలవుతున్నాం అనుకొంటారు. నిజానికి ఒంటరితనం అంటే మీకేమీ తెలియదు. ఆడవాళ్ళలో కూడా ఇది కామన్ అన్న ఆలోచన మీకు రాదు. రాత్రుళ్ళు మీకు మెలకువ వస్తుంది. మీ చుట్టూ ఉన్న నాలుగు గోడలు క్రమంగా దగ్గరవుతూ మమ్మల్ను నొక్కేస్తున్నాయి అని ఇంకేమేమో అంటారు....బాధ కలి

గించే విషయాలు మనం మాట్లాడుకో వద్దు. నీవు వద్దంటేమటుకు నేను పెళ్ళి చేసుకోవడం మానేస్తాను."

ఏమని బదులు చెప్పాలి?

ఆమె మౌనంగా ఉండిపోయింది. నాకు విమానశబ్దం వినిపించింది. మా ఇద్దరిలో అంటే నేను, అనిల్‌లలో ఎవరమూ కూడ ఆమె చనిపోయిన భర్తతో పోటీకి సరిపోవడంలేదు.

* * *

ఆ రోజు సాయంకాలం ఆమె నన్ను వాళ్ళ యింటికి ఆహ్వానించింది. నాకు వాళ్ళ ఎంట్రెన్స్ తెలుసు కాని ఫ్లాట్ నంబర్ మాత్రం మరచిపోయాను. నేను చాలాసేపు బజర్ మోగించాను.

నో రిప్లయ్. చీకటిగా ఉండడంచేత అగ్గిపుల్ల వెలిగించి చూశాను. బజర్ దగ్గర నోట్ పెట్టి ఉంది. "కీ నెక్స్ట్ డోర్" అని. పియానో వాద్యం వినవస్తోంది. నాకు గుర్తుకొచ్చింది. దీనికి ఆపోజిట్‌గా వుండేది ఆమె యిల్లని.

* * *

రేడియో. దాని ప్రక్కన ఆర్మ్‌చైర్. దాని యెదురుగా టేబుల్. దానిపైన లాంప్ అన్నీ నేనూహించినట్లుగానే వున్నాయి.

"ఐ విల్ గెట్ సమ్ వండర్‌ఫుల్ మ్యూజిక్ ఫర్ యు అనిల్! యు జస్ట్ లిజన్ వైల్. ఐ మేక్ ది కాఫీ" అని అంది.

వెనుదిరిగిన ఆమెను చేయిపట్టుకొని నా వైపుకు లాగుకొని, ముద్దుపెట్టుకొని కౌగిలిలోకి తీసుకొన్నాను.

ఆమె నా జీవిత భాగస్వామినిఅయింది.

పక్కనుంచి పియానో వాయిద్యం వినవస్తోంది. సడన్‌గా నా చేతులనుంచి విడిపించుకొని ఏదో వినడానికి ఉద్యుక్తమయింది. నేనేమో దూరంగా యెక్కడయినా విమానపు మోత వినిపిస్తుందేమోనని చెవులు రిక్కించి వుంచాను. కాని అటువంటి శబ్దమేమీ వినిపించలేదు.

నా కౌగిలి ఎందుకు విడిపించుకొందో అర్థమయింది. ఆమె ఫోన్ రింగ్ అవుతుందేమోనని చూస్తూ వుంది. అది అతను ఫోన్ చేసే సమయం.

మరి అతను నేనేగా.

నిజానికి అతను ఇక ఎప్పుడూ ఫోన్ చేయడని తెలిసినా, ఏమీ తెలియని వాడివలె నేను కూడా ఆ ఫోన్ మ్రోగుతుందేమోనని చూస్తున్నా. ఏదైనా ఓ మిరకిల్ వల్ల ఆ ఫోన్ మ్రోగరాదా అనుకొన్నాను.


పళ్ల డాక్టరు చెబుతున్నారు

పళ్లు, చిగుళ్ల సక్రమ సంరక్షణకోసం
పళ్లను బ్రష్ చేసుకోవడం ఎంత ముఖ్యమో,
చిగుళ్లను మాలిష్ చేసుకోవడం కూడా అంతే ముఖ్యం

ఫోర్‌హేన్స్ డబుల్ యాక్షన్
టూత్‌బ్రష్ వాడండి

మీ పళ్లను శుభ్రపరచడంతోపాటు చిగుళ్లను మాలిష్ కూడా చేయడానికి ప్రత్యేకంగా రూపొందించబడింది




ఫోర్‌హేన్స్
టూత్ బ్రష్
ఇంటిల్లి పాది కోసం
అడల్ట్ (మీడియం మరియు సాఫ్ట్), జూనియర్, బేబీ.

Regd. T.M: Geoffrey Manners & Co. Ltd. 256 F-122 TEL

B. A., & B. Com., ఎంట్రన్స్ పరీక్షలకు

"లక్ష్మి గైడ్స్"

[illegible]

Andhara University Open University System

1. English Guide According to Latest Model with Non-Detailed Rs. 12-00
2. Scarlet Pimpernel Guide Rs. 3-00
3. Telugu Guide Rs. 12-00
4. Telugu Non-Detailed Guide Rs. 3-00
5. Indian History Guide (Telugu Medium) Rs. 7-00
6. Politics Guide ( „ ) Rs. 10-00
7. Public Administration ( „ ) Rs. 6-75
8. Commerce 1 & 2 Combind ( „ ) Rs. 13-50

ఇంగ్లీషు మీడియంలో గూడా లభించును
మీ ప్రాంతీయ బుక్‌షాపులో సంప్రదించండి లేదా
వివరములకు మాకు వ్రాయండి

M/s. GUPTA BROTHERS
Main Road :: Visakhapatnam-530001.